

మద్యపానంపై డిప్యూటీ సీఎం వ్యాఖ్యలు సరికావు

ప్రజాశక్తి-పిఠాపురం

మద్యపాన నియంత్రణపై ఎపి డిప్యూటీ సిఎం పవన్ కళ్యాణ్ అసెంబ్లీలో చేసిన వ్యాఖ్యలు సరికావని మద్యం మాదకద్రవ్యాల వ్యతిరేక ప్రచార కమిటీ జిల్లా కన్వీనర్ సూర్యనారాయణ ఒక ప్రకటనలో తప్పు పట్టారు. మంత్రి పవన్ కళ్యాణ్ అసెంబ్లీలో మద్యపాన నిషేధాన్ని అమలు జరపడం కష్టం అన్నారని, ఆ వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. గతంలో టిడిపి వ్యవస్థాపకుడు, మాజీ సిఎం ఎన్‌టి.రామారావు మద్య నిషేధాన్ని అమలు జరిపారన్నారు. అనంతరం అధికారంలోకి వచ్చిన ప్రభుత్వాలు రకరకాల సాకులతో మద్య నిషేధాన్ని ఎత్తివేశారన్నారు. మద్యం వల్ల అనేక కుటుంబాలు రోడ్డున పడుతున్నాయన్నారు. ప్రభుత్వాలు మద్యాన్ని ఆదాయ వనరుగా చూడకుండా నిషేధించేలా చర్యలు తీసుకోవాలన్నారు.

భవనాలు సరే.. సౌకర్యాలేవీ..

- ఇఎస్ఐ ఆస్పత్రిలో సదుపాయాలు కరువు
- వైద్యులు, సిబ్బంది కొరతతో ఇబ్బందులు
- పూర్తిస్థాయిలో కార్మికులకు అందని సేవలు



ఇఎస్ఐ ఆసుపత్రి భవనం

ప్రజాశక్తి-కాకినాడ ప్రతినిధి

కార్మికుల ఆరోగ్యానికి భరోసా ప్రశ్నార్థకంగా మారింది. కాకినాడలోని కార్మిక రాజ్య బీమా ఆసుపత్రి (ఇఎస్ఐ) నిర్మాణం పూర్తవడమే కాక 5 నెలల క్రితం ప్రారంభమైనా నేటికీ అరకొర సేవలే అందుతున్నాయి. పూర్తిస్థాయిలో వైద్యులు, సిబ్బంది ఇంకా సమకూరలేదు. కేంద్ర కార్మిక శాఖ ఆధ్వర్యంలో నడుస్తున్న ఈ ఆస్పత్రికి నిధుల కొరత లేనప్పటికీ పాలకుల నిర్లక్ష్యం వల్ల అసౌకర్యాల చెరలో కొట్టుమిట్టాడుతోంది. బయట అందమైన పెద్ద పెద్ద భవనాలు, ఆహ్లాదకరమైన వాతావరణం దర్శనమిస్తున్నా లోపల కార్మికులు, వారి కుటుంబ సభ్యులకు సేవలు స్వల్పంగానే అందుతున్నాయి.

స్థానిక సాంబమూర్తినగర్‌లో కార్మిక రాజ్య బీమా ఆస్పత్రి (ఇఎస్ఐ)ని 1960లో సువిశాల స్థలంలో పలు భవనాల్లో ఏర్పాటు చేశారు. కాకినాడ, కాకినాడ రూరల్, యానాం, సామర్లకోట పరిధిలో వివిధ పరిశ్రమలు, సంస్థల్లో పని చేస్తున్న కార్మికులకు అవుట్ పేషెంట్లు (ఒపి) సేవలు ఇక్కడే అందేవి. భవనాలు పూర్తిగా శిథిలావస్థకు చేరడంతో వాటిని తొలగించారు. 2020 ఫిబ్రవరి 26న కేంద్ర కార్మిక, ఉపాధి కల్పన శాఖామంత్రి సంతోష్ కుమార్ నూతన భవన పనులకు శంఖుస్థాపన చేశారు. రూ.110 కోట్లతో సుమారు 8 ఎకరాల విస్తీర్ణంలో 100 పడకల ఆస్పత్రిని నిర్మించారు. ప్రస్తుతం నాలుగు అంతస్తుల్లో సువిశాల ఆవరణలో విశాలమైన భవనాలు దర్శనమిస్తున్నాయి. కాకినాడ, యానాం ప్రాంతాల్లో పని చేస్తున్న 63 వేల మంది కార్మికులు, వారిపై ఆధారపడిన 2.45 లక్షల కుటుంబ సభ్యులకు ఈ ఆసుపత్రే ఆధారం.

త్వరలోనే అన్ని సదుపాయాలూ

పూర్తిస్థాయిలో వైద్యులు, సిబ్బంది నియామకం త్వరలోనే జరగనుంది. ఎన్నికల కోడ్ వల్ల సౌకర్యాల కల్పనలో జాప్యం జరిగింది. స్కానింగ్, ఇతర యంత్ర పరికరాలు, వైద్యుల నియామకంపై త్వరలోనే టెండర్లను ప్రభుత్వం పిలవనుంది. టెండర్ల ప్రక్రియ పూర్తయిన వెంటనే అన్ని సదుపాయాలు అందుబాటులోకి వస్తాయి. దీంతో కార్మికులు, వారి కుటుంబ సభ్యులకు పూర్తిస్థాయిలో వైద్య సేవలు అందుతాయి.

- కె.శ్రీనివాసరావు, సూపరింటెండెంట్, ఇఎస్ఐ ఆసుపత్రి.

సదుపాయాలను మరిచారు

ఈ ఏడాది ఫిబ్రవరి 25న ఇఎస్ఐ ఆసుపత్రి సేవలను ప్రారంభించారు. ఐదు నెలలు గడుస్తున్నా పూర్తిస్థాయిలో సదుపాయాలు కల్పించడం మరిచిపోయారు. సాధారణ వైద్యులు 38 మంది ఉండాల్సి ఉండగా ప్రస్తుతం 10 మందే అందుబాటులో ఉన్నారు. స్పెషలిస్టులు 18 మంది ఉండాల్సి ఉన్నా ప్రస్తుతానికి ఒక్కరు కూడా లేరు. వైద్య సిబ్బంది 54 మందికి గాను 28 మంది ఉన్నారు. పేరుకే 100 పడకల ఆసుపత్రి అయినప్పటికీ 20 పడకలే అందుబాటులో ఉండడం గమనార్హం. సెక్యూరిటీ, హౌస్ కీపింగ్, వార్డ్ బాయ్‌ల కొరత వేధిస్తోంది. సాధారణ వైద్య సేవలు మాత్రమే అందుతున్నాయి. అన్ని రకాల మందులూ అందుబాటులో లేవు. స్కానింగ్ పరికరాలు కూడా నేటికీ సమకూర్చలేదు. ఆల్ట్రా సౌండ్ యంత్రం ఉన్నప్పటికీ సంబంధిత స్పెషలిస్ట్ వైద్యుడు లేకపోవడంతో కార్మికులు ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. ప్రస్తుతం రోజుకు 100 నుంచి 130 మంది మాత్రమే కార్మికులు, వారి కుటుంబ సభ్యులు ఒపి సేవలు పొందుతున్నారు. కేవలం కొన్ని రక్త పరీక్షలనే నిర్వహిస్తున్నారు. శస్త్ర చికిత్సలు కూడా ప్రారంభం కాకపోవడంతో ఆపరేషన్లు అవసరమైన వారిని రాజమండ్రి ఇఎస్ఐ ఆసుపత్రికి పంపిస్తున్నారు. అక్కడ నుంచి వివిధ ప్రైవేటు ఆసుపత్రులకు రిఫర్ చేసే పరిస్థితి ఏర్పడింది. అన్ని హంగులతో ఆస్పత్రి నిర్మాణం జరిగినా సదుపాయాల కల్పన లేకపోవడంతో కార్మికులు, వారి కుటుంబ సభ్యులు అనేక ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. ఇప్పటికైనా కొత్త ప్రభుత్వంలో పాలకులు స్పందించి ఇఎస్ఐ ఆసుపత్రి ద్వారా పూర్తిస్థాయిలో వైద్య సదుపాయాలు అందేలా చర్యలు తీసుకోవాలని కార్మికులు కోరుతున్నారు.

పర్యావరణాన్ని కాపాడుకోపోతే వినాశనమే

రామన్ మెగ్‌సెసే అవార్డు గ్రహీత రాజేంద్ర సింగ్



సమావేశంలో మాట్లాడుతున్న డాక్టర్ రాజేంద్ర సింగ్

ప్రజాశక్తి-కాకినాడ, తాళ్లరేవు

పర్యావరణాన్ని కాపాడకోకపోతే మానవాళికి ముప్పు ఏర్పడుతుందని రామన్ మెగాసేసే అవార్డు గ్రహీత, వాటర్ మ్యాన్ ఆఫ్ ఇండియా డాక్టర్ రాజేంద్ర సింగ్ పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ పర్యావరణం పరిరక్షణకు పాటుపడాలని ఆయన పిలుపునిచ్చారు. శుక్రవారం కాకినాడ జెఎన్‌టియు సెనేట్ హాల్లో నిర్వహించిన ప్రపంచ మడ అడవుల సంరక్షణ దినోత్సవంలో ఆయన పాల్గొని మాట్లాడారు కాకినాడ నగరంలో ఎంఎస్ఎన్ చార్టీస్, పిఆర్ కళాశాల, మెక్లారెన్స్ స్కూల్, పెద్ద మార్కెట్ వంటి పురాతన కట్టడాలు ఉన్నాయని వీటిని కాపాడుకోవాలన్నారు. కాకినాడ సమీపంలోని మడ అడవులు పర్యావరణానికి చాలా మేలు చేస్తున్నాయన్నారు. వీటి పరిసర ప్రాంతాల్లో చేపల చెరువులో తవ్వేస్తున్నారని,ఆ భూములను లేఅవుట్ల మార్చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేస్తారు. కాకినాడ భవిష్యత్తు కోసం అందరూ ఆలోచించి పర్యావరణాన్ని కాపాడుకోవాలని సూచించారు. పెసింగి ఆదినారాయణ అధ్యక్షతన నిర్వహించిన ఈ కార్యక్రమంలో జెఎన్‌టియుకె ఇన్‌ఛార్జి విసి కెవిఎస్‌జి.మురళీకృష్ణ, బొలిశెట్టి సత్యనారాయణ, పద్మభూషణ్ డాక్టర్ సంకురాత్రి చంద్రశేఖర్, మత్యుంజయరావు, జెవి.రత్నం మాట్లాడారు. అనంతరం కోరంగి మడ అడవుల్లోని చొల్లంగి వన్యప్రాణి కేంద్రంలో విద్యార్థులతో నిర్వహించిన సదస్సులో ఆయన మాట్లాడారు.

జిఒ 117ను రద్దు చేయాలి : యుటిఎఫ్

ప్రజాశక్తి-కాకినాడ

ప్రాథమిక విద్యా వ్యవస్థను నాశనం చేస్తున్న జిఒ నెంబర్ 117 రద్దు చేయాలని, పాఠశాల విద్యారంగంలో నెలకొన్న సమస్యలు పరిష్కరించాలని కోరుతూ యుటిఎఫ్ ఆధ్వర్యంలో కలెక్టర్ షాన్ మోహన్ సగిలికి శుక్రవారం వినతిపత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా యుటిఎఫ్ జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు కెవివి నగేష్, టి.రవిచక్రవర్తి మాట్లాడారు. ప్రి ప్రైమరీతోపాటు ఒకటి నుంచి ఐదు తరగతులు ఒకే పాఠశాలగా నడపాలన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఒకే సిలబస్, ఒకే పరీక్షా విధానం అమలు చేయాలన్నారు. హైస్కూల్స్‌లో రెండు మీడియంలను సమాంతరంగా కొనసాగించాలని, పాఠశాలలకు మెయింటెనెన్స్ గ్రాంట్ మంజూరు చేయాలి, ఉపాధ్యాయులను బోధనేతర పనుల నుంచి మినహాయించాలని, పని భారం తగ్గించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శులు వజ్రపు మహేష్, ఎన్.గోవిందరాజు పాల్గొన్నారు.



కలెక్టర్‌కు వినతిపత్రం ఇస్తున్న యుటిఎఫ్ నాయకులు

మూఢనమ్మకాలపై పోరాడిన గోరా

ప్రజాశక్తి-కాకినాడ రూరల్

సంఘసంస్కర్త, హేతువాది గోపరాజు రామచంద్రరావు (గోరా) తెలుగు సమాజంలో ఎన్నో విప్లవాత్మక మార్పులను తెస్తూ మూఢనమ్మకాలపై పోరాడిన నేత అని ఆర్ట్ ఆఫ్ లివింగ్ ప్రతినిధి జి.కృష్ణమోహన్ పేర్కొన్నారు. సర్పవరం జంక్షన్‌లో బోట్ క్లబ్ వాకర్స్ సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం గోరా వర్థంతి సందర్భంగా ఆయనకు ఘనంగా నివాళులర్పించారు. సాంఘిక సమానత్వ సాధనకు పెద్ద ఎత్తున కృషి చేయడమే గాక నాస్తికత్వాన్ని, నిర్మాణాత్మక జీవిత విధానంగా గోరా ప్రతిపాదించారని అన్నారు. సాంఘిక, ఆర్థిక సమానత్వ సాధనకు, మూఢనమ్మకాల నిర్మూలనకు, ప్రజల్లో శాస్త్రీయ దక్పథాన్ని పెంపొందించడానికి ఆయన కృషి చేశారన్నారు.



వృద్ధురాలిని ఎత్తుకొని వస్తున్న యువకుడు

కొత్తలంకలో నీట మునిగిన పంటలు

ప్రజాశక్తి - తాళ్లరేవు

ఎగువ నుంచి వస్తున్న వరద నీరు లంక గ్రామాలను ముంచెత్తుతోంది. మండలంలోని పిల్లంక పంచాయతీ కొత్తలంక గ్రామాన్ని వరద నీరు చుట్టుముట్టింది. ప్రధాన రహదారి సైతం నీట మునిగి ఉధృతంగా ప్రవహిస్తుండడంతో ప్రజలు బయటకు రావడానికి పడవలను ఆశ్రయిస్తున్నారు. అనారోగ్యం పాలైన వారిని గ్రామం నుంచి ఎత్తుకొని వచ్చి పడవల ద్వారా దాటించే పరిస్థితి నెలకొంది. ఇప్పటికే కాయగూరలు, ఉద్యానవన పంటలు నీట మునగగా, ప్రధాన రహదారి పక్కనే ఉన్న అరటి తోటలు, నువ్వు తోటలు పూర్తిగా నీట మునిగాయి. దీంతో పలువురు రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. గ్రామంలోని పశువులను సురక్షిత ప్రాంతాలకు తరలించారు. ప్రజారోగ్యం కోసం వైద్య ఆరోగ్యశాఖ శిబిరాలు ఏర్పాటు చేసింది.

కార్గిల్ అమర వీరులకు ఘన నివాళి

కార్గిల్ విజయ్ దివస్‌ను శుక్రవారం జిల్లావ్యాప్తంగా ఘనంగా నిర్వహించారు. అమరవీరులకు ఘన నివాళు లర్పించారు.

ప్రజాశక్తి- యంత్రాంగం

కాకినాడ ఆదిత్య డిగ్రీ కళాశాల ఎన్ఎస్ఎస్ విభాగం ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో కళాశాలల అకడమిక్ డైరెక్టర్ డాక్టర్ బిఇవిఎల్.నాయుడు భరతమాత చిత్రపటానికి పూలమాలలు వేసి కార్గిల్ అమర వీరులకు ఘనంగా నివాళులర్పించారు. వైస్ ప్రిన్సిపాల్ సి.సత్యనారాయణ, క్యాంపస్ ఇన్‌ఛార్జి మూర్తి, ఎన్ఎస్ఎస్. ప్రోగ్రాం అధికారులు టి.తేజేశ్వరరావు, గౌరీ ప్రియ పాల్గొన్నారు. **సామర్లకోట** స్మార్ట్ సామర్లకోట అధ్యక్షుడు జట్ల దుర్గ చైతన్య, దేవగురు చంద్రశేఖర్ మెహర్ కాంప్లెక్స్ వద్ద ప్రదర్శన చేపట్టారు. ఈ కార్యక్రమంలో రిటైర్డ్ జవాన్ మట్టా సతీష్, నాయకులు మంచెం సాయిబాబు, ఆది వంశీ, మడగల శ్యామ్ కుమార్, దేవత రాజేష్, డొంక శంకర్ స్థానిక కళాశాలల యువత పాల్గొన్నారు. **కాకినాడ రూరల్** రమణయ్యపేటలో అడబాల ట్రస్ట్ ఆధ్వర్యంలో విజయ్ దివస్ ఘనంగా జరిగింది. విశ్రాంత ఆర్మీ ఉద్యోగులు ఎస్.శ్రీనగేష్ ఎస్.రామారావు, సిఆర్ఎస్ ప్రసాద్‌ను ఘనంగా సత్కరించారు. కర్ణాసుల సత్యనారాయణ, జి.కృష్ణమోహన్, గల్లా సుబ్బారావు, ప్రసాద్ నాయుడు, రాజా, వెంకటేష్ నాయుడు పాల్గొన్నారు.



కాకినాడ ఆదిత్య కళాశాలలో జవాన్లకు నివాళులర్పిస్తున్న సిబ్బంది, విద్యార్థులు



పోటీల్లో ప్రథమ స్థానం సాధించిన ఆదిత్య విద్యార్థులు

వక్తృత్వ పోటీల్లో ఆదిత్య విద్యార్థికి ప్రథమం

ప్రజాశక్తి-కాకినాడ

అంతర్జాతీయ మడ అడవుల ఆవరణ వ్యవస్థ పరిరక్షణ దినోత్సవం సందర్భంగా అటవీ శాఖ నిర్వహించిన వక్తత్వ పోటీల్లో ఆదిత్య డిగ్రీ కళాశాల విద్యార్థి పి.రఘు ప్రథమ స్థానం సాధించినట్లు ఆదిత్య డిగ్రీ, పీజీ కళాశాలల అకడమిక్ డైరెక్టర్ డాక్టర్ బిఇవిఎల్ నాయుడు తెలిపారు. కోరింగ అభయారణ్యంలో నిర్వహించిన అంతర్జాతీయ మడ అడవుల పరిరక్షణ దినోత్సవంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న రామన్ మెగసెసే అవార్డు గ్రహీత డాక్టర్ రాజేంద్ర సింగ్ ద్వారా ఆదిత్య విద్యార్థి పి.రఘు బంగారు పతకాన్ని, ప్రశంసా పత్రాన్ని అందుకున్నట్లు తెలిపారు. రఘును అటవీశాఖ ఉప అధికారి అనూష, డైరెక్టర్ డాక్టర్ నాయుడు, కళాశాల వైస్ ప్రిన్సిపల్ సత్యనారాయణ, ఇన్‌ఛార్జి మూర్తి, ఎన్ఎస్ఎస్ పిఒ తేజేశ్వరరావు అభినందించారు.

స్టార్టప్ పిచ్ పోటీలకు ఆదిత్య ఆతిథ్యం

ప్రజాశక్తి-గండేపల్లి

అంతర్జాతీయ స్టార్టప్ ఫౌండేషన్ రాష్ట్రవ్యాప్తంగా నిర్వహిస్తున్న ఐడియాథాన్, స్టార్టప్ పిచ్ పోటీలకు ఆదిత్య యూనివర్సిటీ ఆతిథ్యమిస్తున్నట్లు యూనివర్సిటీ ప్రో చాన్సలర్ డాక్టర్ నల్లమిల్లి సతీష్ రెడ్డి తెలిపారు. పోటీలకు సంబంధించి పోస్టర్‌ను శుక్రవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సతీష్ రెడ్డి మాట్లాడుతూ ఈ పోటీలో ఐడియా థాన్ ఆగస్టు 12న నిర్వహిస్తామని, గ్రామీణ స్టార్టప్ పిచ్ పోటీలు ఆగస్టు 31న నిర్వహిస్తామని తెలిపారు. విజేతలందరికీ సెప్టెంబర్ 30 నుంచి అక్టోబర్ 4 వరకు అంకురా స్టార్టప్ బస్సు యాత్రలో పాల్గొనే అవకాశం ఉంటుందని తెలిపారు. ఆసక్తి గల వారు isfnerwork.org/24/statupBusYatro24php ద్వారా ఈవెంట్ కోసం నమోదు చేసుకోవచ్చు అని తెలిపారు. ఈ సమావేశంలో డాక్టర్ ఎం.శ్రీనివాస రెడ్డి, డాక్టర్ ఎస్.రమాశ్రీ, రిజిస్ట్రార్ డాక్టర్ జి.సురేష్, డీన్ జెడి.వెంకటేష్ పాల్గొన్నారు.

ఉపాధి పనులపై నిర్లక్ష్యం తగదు

ప్రజాశక్తి-కాజులూరు

ఉపాధి పనులపై నిర్లక్ష్యం వహించరాదని డ్వామా పీడీ అడపా వెంకటలక్ష్మి తెలిపారు. శుక్రవారం మండల పరిషత్ కార్యాలయంలో నిర్వహించిన ఆమె సామాజిక తనిఖీ నిర్వహించారు. పలు గ్రామాల్లో ఆశా వర్కర్లకు పింఛన్ల మంజూరు, మస్తర్లలో కొట్టివేతలు, పనులకు రిసీప్ట్ ఇవ్వకపోవడం, గ్రామాల్లో ప్రభుత్వ ఉద్యోగుల కుటుంబ సభ్యులకు పింఛన్ల పంపిణీ, ఆశా వర్కర్లకు ఉపాధి పనుల కల్పన, పనులకు రాకపోయినా జీతాలు చెల్లింపు వంటి అంశలపై వివరించారు. ప్రతి ఒక్కదానికీ రిజిస్టర్ నిర్వహించాలని, స్వచ్ఛత వారోత్సవాల్లో భాగంగా కాక నిరంతరం గ్రామాభివద్ధికి పాటుపడాలని ఆమె సూచించారు. గ్రామాల్లో మరుగుదొడ్ల నిర్మాణం కోసం రూ.వేలు అందించినప్పటికీ పలు గ్రామాల్లో నిర్మించలేదన్నారు. ఉప్పుమిల్లిలో మస్తర్లలో అక్రమాలు జరిగినట్లు గ్రామస్తులు ఫిర్యాదు చేయడంతో విచారణ చేపడతామని పీడీ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎపిడి వసంత మాధవి, జెడ్‌పిటిసి వనుం వెంకట సుబ్బారావు, ఎంపిడిఒ నాగేశ్వర శర్మ విజిలెన్స్ అధికారులు రవిశంకర్, రాజేష్, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు టేకుమూడి ఈశ్వరరావు, అధికారులు శ్రీనివాసరావు, శంకర్, సర్పంచులు ఎంపిటిసి సభ్యులు పాల్గొన్నారు.

విద్యార్థులకు యూనిఫామ్ పంపిణీ

పలు పాఠశాలల్లో విద్యార్థులకు శుక్రవారం విద్యా సామగ్రి పంపిణీ చేశారు.


ప్రజాశక్తి - యంత్రాంగం

జగ్గంపేట మండలంలోని ఇర్రిపాకలో పాఠశాల విద్యార్థులకు సొసైటీ మాజీ అధ్యక్షురాలు జ్యోతుల మణి ఆధ్వర్యాన యూనిఫారం, స్కూల్ బ్యాగ్, తదితర వస్తువులను అందజేశారు. హెచ్‌ఎం మోహన రావు, జ్యోతుల సత్యమూర్తి, పంతం సత్యనారాయణ పాల్గొన్నారు. **గండేపల్లి** సొసైటీ మాజీ అధ్యక్షుడు, టిడిపి సీనియర్ నాయకులు పరిమి బాబు పాఠశాలలో విద్యార్థులకు బ్యాగులు, పుస్తకాలు, ఇతర సామాగ్రి అందజేశారు. కోర్పు లచ్చయ్య దొర, కోర్పు సాయి తేజ, యలమాటి కాశి, సుంకవల్లి రమేష్, వెంపాటి రాజు, ఇప్పర్ల బాబీ, హెచ్‌ఎం వెంకటేశ్వరరావు పాల్గొన్నారు. **యు.కొత్తపల్లి** ఉప్పాడ, వాకతిప్ప పాఠశాలల్లో విద్యార్థులకు సామగ్రి అందించారు. టిడిపి నాయకులు చోడిపిల్లి ప్రసాద్, గుండ అప్పారావు, మామిడి మల్లిబాబు పాల్గొన్నారు. **కాజులూరు** పాఠశాల పేరెంట్స్ కమిటీ అధ్యక్షురాలు బొక్కా లక్ష్మీ సుధా పెనుమల్ల పాఠశాలలో ప్రభుత్వం అందించిన విద్యా కానుక కిట్లను విద్యార్థులకు అందించారు. ఈ కార్యక్రమంలో సలాది గణపతి, పేపకాయల బాబ్జి, వనుం వీరబ్రహ్మం, హెచ్‌ఎం సత్యనారాయణ, శ్రీనివాసరావు పాల్గొన్నారు.



గండేపల్లిలో విద్యార్థులకు యూనిఫారం అందిస్తున్న పరిమి బాబు

కార్టూ'నిజం'



భవిష్యత్తుపై దృష్టి సారించాలి

ప్రజాశక్తి- తాళ్లరేవు

విద్యార్థినీ విద్యార్థులు యుక్త వయసులో తమ కెరియర్‌పై దృష్టి సారించాలని జిల్లా శిశ సంక్షేమ శాఖ ఇఒ కొండా ప్రవీణ అన్నారు. సుంకరపాలెం రవి జూనియర్ కళాశాలలో మహిళలు, బాలల చట్టాలపై శుక్రవారం నిర్వహించిన అవగాహన సదస్సులో ఆమె మాట్లాడారు. అమ్మాయికి 18, అబ్బాయికి 21 ఏళ్లు వచ్చిన తర్వాతే వివాహం జరపాలని సూచించారు. బాల్యవివాహాలు చేస్తే అమ్మాయికి అనారోగ్య సమస్యలు వస్తాయని, అబ్బాయికి కుటుంబాన్ని లీడ్ చేసే జ్ఞానం వికసించదన్నారు. దీంతోపాటు కుటుంబ జీవితంలో ఇద్దరి ఆలోచనలు అభిరుచులు కలవాలన్నా యుక్త వయసు రావాలని తెలిపారు. వేర్వేరు కుటుంబాల నేపథ్యం నుంచి వచ్చిన అమ్మాయి, అబ్బాయి ఒకరికొకరు కొన్ని ఇష్టాలు వదులుకోవాల్సి వస్తుందని అటువంటి అవగాహన కావాలంటే యుక్త వయసు వచ్చేంతవరకు వివాహాలు చేసుకోకూడదని తెలిపారు. చిన్నారులపై వేధింపులపై పోక్సో చట్టం ప్రకారం కఠిన శిక్షలు ఉంటాయన్నారు. ఇబ్బందులు తలెత్తినప్పుడు 1,098 టోల్ ఫ్రీ నెంబర్‌కు ఫోన్ చేయాలని తెలిపారు. శైలజ, కో ఆర్డినేటర్ శ్రీనివాస్, అంగన్వాడీలు కృష్ణవేణి, నూకరత్నం పలు చట్టాల గురించి వివరించారు. సూపర్వైజర్లు నళిని, లలిత పాల్గొన్నారు.



చట్టాలపై అవగాహన కలిగిస్తున్న ఇఒ



కోరంగిలో ఆర్ట్ గ్యాలరీని వీక్షిస్తున్న విద్యార్థులు

ఘనంగా మడ అడవుల దినోత్సవం

ప్రజాశక్తి - తాళ్లరేవు

అంతర్జాతీయ మడ అడవుల పరిరక్షణ దినోత్సవం సందర్భంగా కోరంగి అభయారణ్యంలోని చొల్లంగి పర్యాటక కేంద్రంలో శుక్రవారం సందడి నెలకొంది. ఈ సందర్భంగా మాడ అడవుల సంరక్షణపై నిర్వహించిన చిత్రలేఖనం పోటీల్లో విద్యార్థులు వేసిన ఆర్ట్ గ్యాలరీ ఆకట్టుకుంది. జిల్లాలోని సుమారు 20 పాఠశాల నుంచి 960 మంది విద్యార్థులు పర్యాటక కేంద్రంలో తిరుగుతూ కేంద్రంలోని అందాలను తిలకిస్తూ సెల్ఫీలు దిగారు. పలు పోటీల్లో గెలుపొందిన విద్యార్థులు ప్రముఖులచే బహుమతులు అందుకున్నారు. పర్యావరణవేత్త వాటర్ మ్యాన్ ఆఫ్ ఇండియా రాజేంద్ర సింగ్, పలువురు ప్రముఖులు పర్యాటక కేంద్రంలో బోటుపై షికారు చేశారు. చొల్లంగి పర్యాటక కేంద్రం నుంచి కాకినాడ సీ మౌత్ వరకు ప్రయాణించి మడ అడవుల అందాలను తిలకిస్తూ ఉల్లాసంగా ఉత్సాహంగా గడిపారు.

నేరాలు ఘోరాలు

హత్య కేసులో నలుగురికి జీవిత ఖైదు

ప్రజాశక్తి-రామచంద్రపురం

ద్రాక్షారామ పోలీస్ స్టేషన్ పరిధిలో యనమదల గ్రామంలో జరిగిన హత్య కేసులో నలుగురు నిందితులకు జీవిత ఖైదు విధించినట్లు ద్రాక్షారామ ఎస్ఐ గెల్లా సురేంద్ర తెలిపారు. వివరాలు ఇవి.. 6.09.2015న సాదే జనార్ధన రావుకు సంబంధించి భూ సరిహద్దు లోకి ధారా అప్పారావు, అతని కుమారులు దారా సింహాద్రి, దారా చంటి, ధారా రాజశేఖర్ కత్తులతో కర్రలతో వచ్చి సాదే జనార్ధనరావుపై దాడి చేశారన్నారు. ఈ దాడిలో జనార్ధనరావు చనిపోయాడని, మతుని రెండవ కుమారుడు సాదే దుర్గా ప్రసాద్ ఇచ్చిన ఫిర్యాదుపై అప్పటి ద్రాక్షారామ ఎస్ఐ కె.వంశీధర్ కేసు నమోదు చేశారు. అప్పటి సిఐ పి.కాశీ విశ్వనాథం దర్యాప్తు చేసి నిందితులు ధారా అప్పారావు, దారా సింహాద్రి, దారా చంటి, ధారా రాజశేఖర్‌ను అరెస్ట్ చేశారు. రాజమహేంద్రవరం కోర్టులో స్పీడీ ట్రయిల్ కేసుగా కేసును ట్రయిల్ జరుగగా, పిపి జి.వెంకట రత్నం బాబు, ప్రాసీక్యూషన్ వాదోపవాదాలు జరిగాయి. అనంతరం జడ్జి ఆర్. శ్రీలత నిందితులకు యావజ్జీవ కారాగార శిక్ష, ఒక్కొక్కరికీ రూ.5 వేలు జరిమానావిధించినట్లు ఎస్ఐ సురేంద్ర తెలిపారు.

పొన్నమండ సర్పంచ్ అరెస్ట్

ప్రజాశక్తి-రాజోలు

ఒక యువతిని మోసం చేసిన కేసులో రాజోలు మండలం పొన్నమండ గ్రామ సర్పంచ్ కుక్కల బేబీ కుమారిని శుక్రవారం పోలీసులు అరెస్టు చేశారు. కోర్టులో ఆమెను హాజరు పరశగా న్యాయమూర్తి ఆమెకు 14 రోజులు రిమాండ్ విధించారు. వివరాల్లోకి వెళితే పొన్నమండ సర్పంచ్ కుక్కల బేబీ కుమారుడు చిన్న కుమారుడు స్టాలిన్ అదే గ్రామానికి చెందిన సరెళ్ల తేజస్విని అనే యువతిని ప్రేమించి పెళ్లి చేసుకుంటానని చెప్పి మోసం చేసినట్లు పోలీసులకు ఫిర్యాదు చేసింది. పెద్దల సమక్షంలో ఎన్ని సార్లు అడిగిన పెళ్లికి నిరాకరించడంతో పాటు సర్పంచ్ బేబీ కుమారి,ఆమె పెద్ద కుమారుడు కుక్కల లెనిన్, బుంగ అశోక్ తనపై బెదిరింపులకు పాల్పడ్డారని బాధితురాలు తెలిపింది. తేజస్విని ఫిర్యాదు మేరకు రాజోలు సిఐ కేసు నమోదు చేశారు. ఏ1 నిందితుడు పరారీ లో ఉన్నాడని అతని తల్లి బేబీకుమారిని అరెస్టు చేసి రాజమహేంద్రవరం సెంట్రల్ జైల్‌కు తరలించామని సిఐ ఆర్.గోవింద రాజు తెలిపారు.

ఆటో చోరీపై ఫిర్యాదు

ప్రజాశక్తి- సామర్లకోట

ఇంటి బయట ఉంచిన ఆటో దుండగులు చోరీ చేయడంతో బాధితుడు పోలీసులను ఆశ్రయించాడు. జగ్గమ్మగారిపేటలో వెంకట శివకు చెందిన ఆటోను గురువారం తెల్లవారుజామున గుర్తు తెలియని ఇద్దరు నిక్కర్లు వేసుకున్న దుండగులు అపహరిస్తున్నట్టు ఆ ప్రాంతంలో సిసి కెమేరాల్లో నమోదయ్యింది. కేసు దర్యాప్తు చేస్తున్నట్టు సిఐ అంకబాబు తెలిపారు.

ఆభరణాల చోరీ నిందితుడు అరెస్ట్

ప్రజాశక్తి-పెదపూడి

జి.మామిడాడ ఆలయంలో చోరీ ఘటనలో నిందితుని అరెస్ట్ చేసి అభరణాలు రికవరీ చేసామని కాకినాడ డిఎస్‌పి కె.హనుమంతరావు తెలిపారు. శుక్రవారం పెదపూడి స్టేషన్‌లో ఆయన వివరాలు వెల్లడించారు. ఈ నెల 5న వెంకటేశ్వరస్వామి ఆలయంలో చోరీ జరిగి 14 కేజీల వెండి ఆభరణాలు అపహరణకు గురయ్యాయి. ఈ కేసులో సికింద్రాబాద్‌కు చెందిన అముగోతు రాములు నాయక్‌ను నిందితునిగా గుర్తించారు. అతడి నుంచి 14 కేజీల వెండి ఆభరణాలు స్వాధీనం చేసుకున్నారన్నారు. నిందితుడుపై రెండు తెలుగు రాష్ట్రాల్లో మొత్తం 15 కేసులు ఉన్నాయని డిఎస్‌పి తెలిపారు.

మహిళపై గొడ్డలితో దాడి

ప్రజాశక్తి-గొల్లప్రోలు (పిఠాపురం)

మహిళపై విచక్షణారహితంగా గొడ్డలితో దాడి చేసిన సంఘటన గొల్లప్రోలు నగరంలోని ఎస్‌పి కాలనీలో శ క్రవారం చోటు చేసుకుంది. పోలీసులు, స్థానికులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. స్థానిక రంగప్ప చెరువు ఎస్‌సి కాలనీలో నివాసం ఉంటున్న ఎన్.రాజ్యలక్ష్మికి సమీపంలోని వేమగిరి రాజేష్‌కు బాత్రూం ప్రహరీ గోడ విషయంపై తగాదా ఉంది. శు క్రవారం ఇంట్లో ఒంటరిగా ఉన్న రాజ్యలక్ష్మిపై రాజేష్ గొడ్డలితో విచక్షణ రహితంగా దాడి చేశాడు. తీవ్ర గాయాలు అయిన రాజ్యలక్ష్మిని కుటుంబ సభ్యులు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. సిఐ శ్రీనివాస్ ఆసుపత్రికి చేరుకుని వివరాలు సేకరించారు.



ఆసుపత్రి వద్ద ఆందోళన చేస్తున్న వైసిపి నాయకులు

పంచాయతీ సభ్యుని ఆత్మహత్య

ప్రజాశక్తి - సామర్లకోట

వేట్లపాలెంకు చెందిన వైసిపి పంచాయతీ వార్డు సభ్యుడు బొబ్బిలి వీర వెంకట సత్యనారాయణ (35) శుక్రవారం తెల్లవారుజామున ఇంట్లో ఉరేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. సోషల్ మీడియాలో టిడిపి, జనసేన నాయకులు బెదిరింపులకు పాల్పడుతూ అసభ్యకరమైన పోస్టులను పెడుతున్నారని సత్యనారాయణ ఆత్మహత్యకు పాల్పడినట్టు కుటుంబ సభ్యులు ఆరోపించారు. మృతుని ఇంటి వద్దకు వైసిపి నాయకులు కార్యకర్తలు అధికంగా చేరుకోవడంతో ఉద్రిక్తత పరిస్థితి ఏర్పడింది. సంఘటనాస్థలాన్ని పెద్దాపురం డిఎస్‌పి కె.లతాకుమారి, క్రైమ్ సిఐ అంకబాబు, పరిస్థితిని సమీక్షించారు. పెద్దాపురం ప్రభుత్వాసుపత్రి వద్ద వైసిపి నాయకులు కార్యకర్తలు మతుని కుటుంబికులు ఆందోళన చేపట్టారు. దోషులపై విచారణ జరిపి కఠిన చర్యలు తీసుకోవాలని వైసిపి పెద్దాపురం ఇన్‌ఛార్జి దవులూరి దొరబాబు డిమాండ్ చేశారు. పోలీసులు భారీ బందోబస్తు నిర్వహించారు. పోస్టుమార్టం అనంతరం మతదేహాన్ని బంధువులకు అప్పగించారు.

యానాం వార్తలు

విశాలాంధ్ర పుస్తక ప్రదర్శన

ప్రజాశక్తి - యానాం

విశాలాంధ్ర పుస్తక ప్రదర్శనను శుక్రవారం యానాం స్టేట్ బ్యాంకు సెంటర్‌లో ఏర్పాటు చేశారు. ఈ ప్రదర్శనను యానాం విద్యాశాఖాధికారి ప్రవీణ్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ కవి, కథకుడు దాట్ల దేవదానంరాజు, జెవివి రాష్ట్ర నాయకులు కె.వి.వి.సత్యనారాయణ, యానాం సమగ్ర శిక్ష అభియాన్ అధికారి కమిడి ప్రభాకర్, దంగేటి త్రిమూర్తులు, కవి తాతపూడి సోమశేఖరశర్మ, ఎన్.రామమూర్తి, ఎస్.కె.వీరభద్రరాజు, పొనుగుమట్ల అశోక్ కుమార్ తదితరులు పాల్గొన్నారు. అనంతరం పుస్తకాలయంను సందర్శించారు. పుస్తకాలయంలో బాల సాహిత్యం, కథలు, కవిత్వం, నవలలు, విమర్శ, జీవిత చరిత్రలు తదితర అంశాలకు సంబంధించిన పుస్తకాలు అందుబాటులో ఉన్నట్టు వేన్ ఇన్‌ఛార్జి ఎస్.రామకృష్ణ తెలిపారు. చరిత్ర, కులం, మతం, జెండర్, పర్యావరణం, పర్యాటకంతో పాటు శాస్త్ర, సాంకేతిక రంగాలకు సంబంధించిన గ్రంథాలు ఉన్నట్టు తెలిపారు. విశాలాంధ్ర ప్రచురణలతో పాటు ఎమెస్కో, పెంగ్విన్, జైకో, రీమ్, గీతా ప్రెస్, భూమి బుక్ ట్రస్ట్, హెచ్.బి.టి, తదితర ఆంగ్లం, తెలుగు ప్రచురణ సంస్థల పుస్తకాలు ఉన్నట్టు తెలిపారు. ఈ పుస్తకాల కొనుగోలుపై పదిశాతం డిస్కౌంట్ ఉందన్నారు. మరో మూడు రోజులు పాటు ఈ ప్రదర్శన యానాంలో ఉంటుందని చదవరులు, పుస్తక ప్రియులు వినియోగించుకోవాలని ఆయన కోరారు.

కనకాలపేటలో వైద్య శిబిరం

ప్రజాశక్తి - యానాం

స్థానిక కనకాలపేట రామాలయం వద్ద ఉన్న మున్సిపల్ కళ్యాణ మండపంలో శుక్రవారం డయాబెటిక్, జనరల్ మెడికల్ క్యాంప్ నిర్వహించారు. లయన్స్ క్లబ్ ఇంటర్నేషనల్ వారి ఆదేశాల మేరకు లయన్స్ క్లబ్ కాపులపాలెం గోల్డ్, లయన్స్ క్లబ్ యానాం పిల్లారాయ, లయన్స్ క్లబ్ కనకాలపేట ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు లయన్స్ క్లబ్ పిల్లారాయ ప్రెసిడెంట్ పులవర్తి శ్రీను తెలిపారు. డాక్టర్ రేణుక అధ్యక్షతన డయాబెటిక్, ఆస్తమా, ఊపిరితిత్తుల సమస్యలు ఇతర వైద్య పరీక్షలు నిర్వహించినట్లు తెలిపారు. సుమారు 70 మందికి పైగా వైద్య పరీక్షలు చేశామన్నారు. ఈ కార్యక్రమంలో పెద్దిరెడ్డి ఉమామహేశ్వరరావు, ఎస్ఆర్ఎంటి మూర్తి, కవల గణపతి, గొర్రెల రాజేష్, కోన దేవా, నల్లం సురేష్, కవల తిరుమల నాయుడు, చందు పాల్గొన్నారు.



వరద ప్రభావిత ప్రాంతంలో పర్యటిస్తున్న ఎంఎల్ఎ అశోక్

వరద ప్రాంతాల్లో ఎంఎల్ఎ పర్యటన

ప్రజాశక్తి - యానాం

స్థానిక ఎంఎల్ఎ గొల్లపల్లి శ్రీనివాస్ అశోక్ తన ఢిల్లీ పర్యటనను ముగించుకుని శుక్రవారం యానాం చేరుకున్నారు. వరద ప్రభావిత ప్రాంతాలలో సంబంధిత అధికారులతో కలిసి పర్యటించారు. టైడల్ లాక్, శివం బాత్, బాలయోగి వారధి, కనకాలపేట లంక భూములు కోతకు గురైన ప్రాంతాలను ఆయన పరిశీలించారు. అధికారులను ఎప్పటికప్పుడు అప్రమత్తం చేస్తూ ముందస్తు సహాయక చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. ప్రస్తుతానికి వరద తగ్గుముఖం పట్టిందని రాబోయే రోజుల్లో అధిక వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున అధికారులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ప్రజలు విష జ్వరాల బారిన పడకుండా బ్లీచింగ్ చల్లించి, దోమల నివారణకు చర్యలు తీసుకోవాలని మున్సిపాలిటీ అధికారులు సూచించారు. రాజీవ్ బీచ్‌లో పర్యాటకులకు ఇబ్బందులు లేకుండా మరుగుదొడ్లు మరమ్మతులు చేయించాలన్నారు. ఈ కార్యక్రమంలో పిడబ్ల్యూడి ఇఇ చంద్రశేఖరన్, ఎఇ కాళ్ళ నాగరాజు, జెఇ జ్యోతి రాజు, ఎస్ఐ మురుగానందం, నాయకులు నక్కల సుబ్బన్న, పండు సిద్ధార్థ కుమార్, వాసిరెడ్డి సుబ్బారావు పాల్గొన్నారు.

సామాన్యునికి అందుబాటులో ఇసుక ధరలు

ప్రజాశక్తి-అమలాపురం

సామాన్యునికి అందుబాటులో ఇసుక ధరలు ఉండాలని జిల్లా కలెక్టర్, జిల్లా ఇసుక కమిటీ అధ్యక్షులు ఆర్.మహేష్‌కుమార్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం జిల్లాస్థాయి ఇసుక కమిటీ సమావేశం జిల్లా కలెక్టర్ అధ్యక్షతన నిర్వహించారు. జిల్లా వ్యాప్తంగా ఆరు స్టాక్ యార్డుల్లో ఇసుక పరిమాణం సరఫరా ఆన్లైన్ డిజిటలైజేషన్ ప్రక్రియ నిర్వహణ, అదనపు ఛార్జీలు వసూలు చేస్తున్నారని ఫిర్యాదులపై విచారణ, డి-సిల్టేషన్ పాయింట్లు ఎంపిక, ఒక వ్యక్తికి ఆధార్ కార్డు పై రోజువారి 20 మెట్రిక్ టన్నులు ఇసుక సరఫరా అంశాలపై ఆయన సమీక్షిం చారు. కార్యక్రమంలో జిల్లా జెసి టి.నిషాంతి, ఆర్‌డిఒలు తదితరులు పాల్గొన్నారు.

ఎన్‌యు డిస్టెన్స్ డైరెక్టర్‌కు సన్మానం

ప్రజాశక్తి-రామచంద్రపురం

ఆచార్య నాగార్జున యూనివర్సిటీ దూరవిద్య విభాగం డైరెక్టర్‌గా పదవీ బాధ్యతలు స్వీకరించిన డాక్టర్ వి.వెంకటేశ్వర్లును మోడరన్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ లయిన్ జివి.రావు శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిశారు. రావు మాట్లా డుతూ ఎపిలోఅత్యుత్తమ యూనివర్సిటీగా ఖ్యాతి గాంచిన నాగార్జున యూనివర్సిటీ దూర విద్యా విభాగం మరింత విశిష్ట సేవలు అందజేయాలని ఆకాంక్షిం చారు. అనంతరం వెంకటేశ్వర్లును దుశ్శాలువాతో సన్మానించి జ్ఞాపికను అందజేశారు. కార్య క్రమంలో మోడరన్ డిస్టెన్స్ ఎడ్యుకేషన్ కో -ఆర్డినేటర్ పి.సత్యనారాయణ పాల్గొన్నారు.

ప్రభుత్వ కళాశాలల అభివృద్ధికి కృషి

ప్రజాశక్తి-ఆలమూరు

ప్రభుత్వ జూనియర్ కళాశాల, డిగ్రీ కళాశాలల అభివృద్ధికి కృషి చేస్తున్నామని స్థానిక చారిటబుల్ ట్రస్ట్ సభ్యులు గుణ్ణం వీర్రాజు, గన్ని విష్ణు, గారపాటి త్రిమూర్తులు అన్నారు. శుక్రవారం వారు జూనియర్ కళాశాల్లో ప్రభుత్వం నుంచి వచ్చిన ఉచిత నోటు పుస్తకాలను విద్యార్థులకు పంపిణీ చేశారు. జూనియర్ కళాశాల, డిగ్రీ కళాశాల మొదటి సంవత్సరం విద్యార్థుల ఫీజులను చారిటబుల్ ట్రస్ట్ చెల్లిస్తుందన్నారు. తల్లిదండ్రులు తమ పిల్లలను ఈ కళాశాల్లో చేర్చాలని వారు కోరారు. కార్యక్రమంలో ఇన్చార్జి ప్రిన్సిపల్ కృష్ణ, అధ్యాపకులు సాంబశివమూర్తి, అరుణ కుమార్, గోవింద్, రఘు తదితరులు పాల్గొన్నారు.

ఐసిడిఎస్ ఆధ్వర్యంలో విద్యార్థులకు అవగాహన

ప్రజాశక్తి-ఐ.పోలవరం

మహిళలపై జరుగుతున్న సాంఘిక దురాచారాల పైనా, వారి రక్షణ కోసం అమల్లో ఉన్న చట్టాలపై ప్రత్యేక హెల్ప్ లైన్ ఏర్పాటు చేశామని ముమ్మిడివరం ఐసిడిఎస్ ఐ.విమల శుక్రవారం విద్యార్థినులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సదస్సు నిర్వహించారు. కేంద్ర మహిళాభివృద్ధి శిశు సంక్షేమ మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో 100 రోజుల ప్రత్యేక అవగాహన ప్రచారాల్లో భాగంగా 21 జూన్ నుంచి అక్టోబర్ 4వ తేదీ వరకు అవగాహన సదస్సులు నిర్వహిస్తారన్నారు. ఐసిడిఎస్ ప్రాజెక్టు ముమ్మిడివరం పరిధిలోని ఐ.పోలవరం మండల కేంద్రంలో, కొమరగిరి గోడివారి పేట కమ్యూనిటీ భవనం నందు, మురమళ్ళ ప్రాథమికఉన్నత పాఠశాల నందు, గుత్తెనదీవి, జి.జగ్గంపేట అంగన్‌వాడీ కేంద్రాల నందు అవగాహన శిబిరాలు ఏర్పాటు చేశామన్నారు. కార్యక్రమంలో విస్తరణాధికారులు సిహెచ్.నాగలక్ష్మి, జె.మీనాక్షి తదితరులు పాల్గొన్నారు.

ఒఎన్‌జిసి నెలకు రూ.18 వేల పరిహారం ఇవ్వాలి

ప్రజాశక్తి-రామచంద్రపురం

ఒఎన్‌జిసి, వివిధ ఆయిల్ కంపెనీల వల్ల మత్స్యకారుల జీవన ఉపాధి కి భారీగా నష్టపరుస్తున్నందున ప్రతి నెల రూ.18 వేలు ప్రతి మత్స్యకార కుటుంబానికి ఇవ్వాలని ఎపి మత్స్యకార సంఘం అధ్యక్షులు దోమ ఆదినారాయణ డిమాండ్ చేశారు. జాతీయస్థాయి చిన్న తరహా మత్స్యకారుల సంఘం సమావేశం చెన్నైలో నిర్వహించారు. దక్షిణా రాష్ట్రాలు కేరళ, తమిళనాడు, కర్ణాటక ఆంధ్రప్రదేశ్ నుంచి కార్యవర్గ సభ్యులు హాజరయ్యారు. 25, 26 తేదీల్లో జరిగిన సమావేశానికి మన రాష్ట్రం నుండి అధ్యక్షులు దోమ ఆదినారాయణ, ఉపాధ్యక్షులు, సభ్యులు హజరైయ్యారు.

వేలం ద్వారా రూ.7.34 లక్షల ఆదాయం

ప్రజాశక్తి - పెద్దాపురం

తిరుపతి గ్రామంలో దుకాణాల నుంచి ఆసీలు వసూలుకు, శృంగార వల్లభ స్వామి ఆలయం వద్ద పార్కింగ్‌కు నిర్వహించిన వేలంలో పంచాయితీకి రూ.7,34,000 ఆదాయం సమకూరిందని పంచాయితీ కార్యదర్శి భార్గవ్ తెలిపారు. శుక్రవారం పంచాయతీ కార్యాలయం వద్ద ఇన్‌ఛార్జి ఇఒపిఆర్‌డి బివివి.రమణ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ వేలం పాటలలో సర్పంచ్ మొయిళ్ల కృష్ణమూర్తి పాల్గొన్నారు.

వేట్లపాలెం పాఠశాలను సందర్శించిన ఎంఇఒ

ప్రజాశక్తి- సామర్లకోట

మండలంలోని వేట్లపాలెంలో ప్రాథమిక పాఠశాలను శుక్రవారం ఎంఇఒ-1 శివరామకృష్ణయ్య సందర్శించారు. పాఠశాలలో అమలవుతున్న విద్యా ప్రవేశ కార్యక్రమాలను, సంసిద్ధత కార్యక్రమాలు, శిక్ష సప్తాహ్ కార్యక్రమాల అమలును గురించి హెచ్ఎంఉన అడిగి తెలుసుకున్నారు. విద్య ప్రవేశ కార్యక్రమాలను దీక్ష యాప్‌లో లాగిన్ అయి ప్రతి ఉపాధ్యాయుడూ అప్‌లోడ్ చేయాలని సూచించారు. విద్యార్థుల పఠన నైపుణ్యాలను, రాత నైపుణ్యాలను ప్రతి తరగతికీ వెళ్లి పరిశీలించారు. ప్రాథమిక పాఠశాలలో ప్రతి విద్యార్థి తెలుగు, ఇంగ్లీష్‌లో అంశాలను చదవాలని, రాయాలని దీనిపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని ఉపాధ్యాయులకు సూచించారు. ముఖ్యంగా పాఠశాలలో నమోదైన ప్రతి విద్యార్థి యుడైస్‌లో నమోదయ్యేలా చర్యలు చేపట్టాలన్నారు. పాఠశాలలో 5వ తరగతి పిల్లలందరికీ గణిత అంశం నుంచి స్థాన విలువలను గురించి వివరంగా బోధించి పిల్లలచే కొన్ని సంఖ్యలకు స్థాన విలువలను రాయించారు.



శ్మశాన వాటిక స్థలాఇన్న పరిశీలిస్తున్న ఆర్‌డిఒ కిషోర్

శ్మశాన వాటిక స్థల పరిశీలన

ప్రజాశక్తి -యు.కొత్తపల్లి

ఉప్పాడ పంచాయతీలోని కొత్తపట్నం, బర్మా కాలనీ, సుబ్బంపేటకు చెందిన మత్స్యకార ప్రజలు కొన్నేళ్లుగా శ్మశాన వాటిక లేక తీవ్ర ఇబ్బందులు గురవుతున్నారు. ఉప్పాడ సముద్ర తీరానికి, కాకినాడ ఉప్పాడ బీచ్ రోడ్డును ఆనుకుని ఉన్న సుబ్బంపేటలో కొన్నేళ్లుగా మత్స్యకారులు దహన సంస్కారాలు చేస్తున్నారు. వారు పడుతున్న ఇబ్బందులను డిప్యూటీ సిఎం పవన్ కళ్యాణ్ దృష్టికి తీసుకెళ్లగా, తక్షణమే శ్మశాన వాటిక స్థలాన్ని కేటాయించాలని స్థానిక అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. దీంతో అధికారులు ఎస్‌పిజిఐని ఆనుకుని ఉన్న, కాకినాడ అర్బన్ ప్రజలకు ఇచ్చిన భూమిలో మత్స్యకారులకు శ్మశాన వాటిక స్థలాన్ని కేటాయించేందుకు ఆర్‌డిఒ ఇట్ల కిషోర్, తహశీల్దారు ఎం.సుందర్‌రాజ్ శుక్రవారం స్థలాన్ని పరిశీలించారు. డిప్యూటీ సిఎం పవన్ కళ్యాణ్ కృషి చేసినందుకు మూడు గ్రామాల ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. అధికారుల వెంట గ్రామ పెద్దలు పట్టా శివ, మెరుగు భూషణం, దాసరి అర్జునరావు, జోగేంద్రరావు, వనమాడి యల్లారావు, పంతాడ అప్పారావు, రాకాతి రాము, లోవరాజు, పరదేశయ్య పాల్గొన్నారు.

నాక్ గుర్తింపు నిబంధన అన్యాయం

ప్రజాశక్తి - పెద్దాపురం

ప్రభుత్వ ఎయిడెడ్ కళాశాలలకు నాక్ గుర్తింపు లేకపోతే కళాశాల గుర్తింపు రద్దు చేస్తామని బెదిరించడం అన్యాయమని ఎపి ఎయిడెడ్ కాలేజెస్, అన్ ఎయిడెడ్ లెక్చరర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు ఎన్‌వి.లక్ష్మి ఒక ప్రకటనలో తెలిపారు. ప్రైవేటు కళాశాలలకు నాక్ గుర్తింపు లేకపోయినా విద్యార్థులకు పాఠాలు చెబితే చాలు కళాశాల గుర్తింపు రద్దు చెయ్యనప్పుడు ప్రభుత్వ ఎయిడెడ్ కళాశాలలకు నాక్ గుర్తింపు ఎందుకు రద్దు చేస్తారని ఆమె ప్రశ్నించారు. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ప్రభుత్వ ఎయిడెడ్ సంస్థలు బలోపేతం చేయాలంటే ముందుగా సరిపడినంత మంది అధ్యాపకులను నియమించాలన్నారు. విద్యా వ్యవస్థలో మార్పులు సరిచేయాలన్నారు. నాక్ గుర్తింపు ఉండాలని గవర్నమెంట్ తప్పనిసరిగా నిర్ణయం తీసుకుంటే అది ప్రభుత్వ ఎయిడెడ్, ప్రైవేట్ ఎయిడెడ్ అని తేడా లేకుండా అన్ని సంస్థలకు వర్తించేలా జిఒ ఇవ్వాలన్నారు. ప్రభుత్వ ఎయిడెడ్ లెక్చరర్లకే కాక మిగిలిన అన్ ఎయిడెడ్, పార్ట్ టైం, గెస్ట్, ప్రైవేటు లెక్చరర్లకు కనీస వేతనం అమలు చేసేలా జిఒ జారీ చేసి అమలు చేయాలన్నారు.

రిజిస్ట్రార్ కార్యాలయంలో డిఆర్ తనిఖీలు

ప్రజాశక్తి - జగ్గంపేట

మండల కేంద్రమైన జగ్గంపేటలోని సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాన్ని శుక్రవారం జిల్లా రిజిస్ట్రార్ రామలక్ష్మి తనిఖీ చేశారు. రికార్డులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రిజిస్ట్రేషన్ పూర్తయిన దస్తావేజులకు కొన్ని కారణాలతో ఆన్‌లైన్ సంతకాలు ఆలస్యం అవుతున్నాయని, ఈ సమస్యను కమిషనర్ దృష్టికి తీసుకువెళ్లామని తెలిపారు. కమిషనర్ ఆదేశాల మేరకు జిల్లాలోని అన్ని రిజిస్ట్రార్ కార్యాలయాలను పరిశీలిస్తామన్నారు. జగ్గంపేటలోని రికార్డులను పరిశీలించామన్నారు.

కొత్తపల్లి పోలీస్ స్టేషన్‌లో ఎస్‌పి తనిఖీలు

ప్రజాశక్తి -యు.కొత్తపల్లి

ఎస్‌పి విక్రాంత్ పాటిల్ శుక్రవారం కొత్తపల్లి పోలీస్ స్టేషన్‌ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. పోలీస్ స్టేషన్ పరిసరాలు, భవనాన్ని పరిశీలించారు. వివిధ రికార్డులను పరిశీలించి ఎస్‌క్మి స్వామి నాయుడుకు పలు సూచనలు చేశారు. పోలీస్ స్టేషన్‌ను పరిశుభ్రంగా ఉంచాలని, రికార్డులను జాగ్రత్తగా నమోదు చేయానలి, పోలీస్ స్టేషన్‌కు వచ్చే వారిని మర్యాద పూర్వకంగా చూసి వారి సమస్యలను పరిష్కరించాలని ఆదేశించారు.

సాంకేతిక నైపుణ్యాన్ని పెంచుకోవాలి

ప్రజాశక్తి -సామర్లకోట

మారుతున్న సాంకేతిక యుగంలో విద్యార్థి దశలోనే డిజిటల్ టెక్నాలజీని అవగాహన చేసుకుంటూ సాంకేతిక నైపుణ్యాన్ని పెంపొందించుకోవాలని జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత, మున్సిపల్ హైస్కూల్ హెచ్ఎం తోటకూర సాయి రామకృష్ణ పేర్కొన్నారు. శు క్రవారం శిక్షా సప్తాహ్ కార్యక్రమంలో భాగంగా స్కిల్ డేను నిర్వహించారు. ఈ సందర్భంగా ఐఎఫ్‌పిల ద్వారా, టాబ్‌ల ద్వారా టెక్నాలజీని ఉపయోగించే మెళకువలను ఉపాధ్యాయులు కెవివి.సత్యనారాయణ, జి.గోవింద్ విద్యార్థులకు వివరించారు.

మహిళలకు చట్టాలపై అవగాహన అవసరం

ప్రజాశక్తి - జగ్గంపేట

మహిళలు, బాలికలు తమకు రక్షణ కల్పించే చట్టాలపై అవగాహన పెంచుకోవాలని ఐసిడిఎస్ సిడిపిఒ పూర్ణిమ అన్నారు. మండలంలోని గొల్లలగుంటలో శుక్రవారం జెడ్‌పిఉన్నత పాఠశాలలో మిషన్ శక్తి వంద రోజుల అవగాహన కార్యక్రమంలో ఆమె మాట్లాడారు. మిషన్ శక్తి 100 రోజుల కార్యక్రమంలో భాగంగా మహిళలు, బాలికలకు సంబంధించి చట్టాల గురించి అందరికీ అవగాహన కల్పించడానికి ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నట్టు ఆమె తెలిపారు. బాల్యవివాహాలు, మహిళల అక్రమ రవాణా, బాలలపై అఘాయిత్యాలు, భిక్షాటన వంటివి నిర్మూలించాలంటే గ్రామ, మండల స్థాయిలో పలుచోట్ల అవగాహన కల్పించాన్నారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్‌వైజర్ అమ్మాజీ, తదితరులు పాల్గొన్నారు.

పరిసరాల పరిశుభ్రత అందరి బాధ్యత

పెద్దాపురం : పరిసరాల పరిశుభ్రత ప్రజలందరూ బాధ్యతగా చేపట్టినప్పుడే విజయవంతం అవుతుందని మున్సిపల్ కమిషనర్ కెవి.పద్మావతి అన్నారు. స్వచ్ఛ వారోత్సవాల్లో భాగంగా శుక్రవారం సానిటరీ ఇన్‌స్పెక్టర్ దావీదురాజు ఆధ్వర్యంలో స్థానిక పరదేశమ్మ కాలనీలో నిర్వహించిన అవగాహన ర్యాలీలో కమిషనర్ పద్మావతి మాట్లాడారు. తమ ఇంటితోపాటు పరిసరాలను కూడా పరిశుభ్రంగా ఉంచినప్పుడే ప్రజారోగ్యం బాగుపడుతుందన్నారు. స్థానిక తలుపులమ్మ కాలనీకి, ఇండస్ట్రియల్ పార్కుకు వెళ్లే రహదారి చెత్త మయంగా మారిపోయిందని దాన్నిపరిశుభ్రం చేసినట్టు దావీదు రాజు తెలిపారు. చెత్తను బయట వేయకుండా వాహనాలకు అందించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

CHANGE OF NAME

My Old Name was PINIPE KRISHNA KISHORE. My New and changed Name is **PINIPE PAUL MOSES.** So since today onwards Iam calling as **PINIPE PAUL MOSES.**

PINIPE PAUL MOSES
S/o. Rangarao
D.No 5-135,
Kothapeta Mandalam
Pinipevari peta,
Dr. B.R.Ambedkar Konaseema District
Cell: 95005511319

మహారాజశ్రీ అమలాపురం సివిల్ జడ్జి (సీనియర్ డివిజన్) వారి కోర్టులో
E.P. No. 35/2019 in **O.S. No. 128/2015**

Between:
నల్లా ప్రసాదరావు —*డి. హెచ్. ఆర్/ పిటిషనర్*
మరియు
గుత్తుల సూర్యనారాయణ (డైడ్) వగైరాలు —*జె.డి.ఆర్స్/ రెస్పాండెంట్లు*

2వ జె.డి.ఆర్:
కుదుపూడి ధనలక్ష్మి, భర్త: వీర వెంకట సత్యనారాయణ, ఇంద్రపాలెం, కాకినాడ, తూర్పుగోదావరి జిల్లా. —*2వ జె.డి.ఆర్.*

పైన తెలిపిన డి.హెచ్.ఆర్/ పిటిషనర్ మీ వగైరాలపై దాఖలు చేసిన పై నంబరు పిటిషన్‌లో మీకు ఎన్నిసార్లు పిటిషన్ నోటీసులు పంపించినను సదరు అడ్రసులోనే ఉంటూ కూడా, ఉద్దేశ్యపూర్వకంగా త్రిప్పి పంపుచున్నందున పేపరు పబ్లికేషను ద్వారా నోటీసు అమలు జరుపుటకు శ్రీ కోర్టు వారు ఆర్డరు వేసినారు. కావున సదరు పిటిషన్‌లో **దీ. 09-08-2024వ తేదీన పై కోర్టు వారి ఎదుట ఉదయం 10.30 గం॥లకు** స్వయంగా గాని, వకీలు ద్వారా గాని హాజరై మనవి చేసుకోనిచో సదరు పిటిషన్ మీకు పరోక్షమందు తీర్మానించబడును.

(శ్రీ కోర్టు వారి ఆర్డరు ప్రకారం)
ఎన్.వెంకట కామేశ్వరశర్మ
డి.హెచ్.ఆర్. / పిటిషనర్ తరపు అడ్వకేట్
అమలాపురం, సెల్: 9849142007

In The Court Of The Civil Judge:(Senior Division) Tadepalligudem
H.M.O.P.No.136/2023

Between:
Devina Veerabhadram ... Petitioner
Vs
Devina@ Yellabelli Krishna Kranthi ... Respondent

Respondent:
Devina @ Yellabelli Krishna Kranthi, D/o. Nageswara Rao, D.No. 11-11-3/1, Near Peddamasjid, Nidadavole, East Godavari District.

Petition Notice

You please take petition notice in the above petition filed by the petitioner against you i.e.,Devina @ Yellabelli Krishna Kranthi. The Honourable court issued petition notice to you number of times, but you are avoiding to take petition notice. So, the Honourable court ordered the petition notice by way of publication to you through the Prajasakthi News paper, West Godavari Edition. So, you are here by directed to appear before the Honourable court **at 10-30 A.M on 02-08-2024 to which date** the above petition stands posted, either in person or through an advocate and to file your counters if any regarding the objections for passing the decree, If you are failed to appear before the Honourable court **at 10-30 A.M on 02-08-2024 to which date** the petition will be decided in your absence.

(By order of the court)

K. Mani Kumar, T. Murali Krishna,
Advocates, Tadepalligudem.
Tadepalli Gudem
Dt. 25-07-2024.

In the Court of the VIth Additional District & Sessions Judge, Kakinada
Divorce O.P. No. 223/2023

Between:
Bommithi Babu ...*Petitioner*
AND
Smt. Bommithi Kasthuri ...*Respondent*

To:
Smt. Bommithi Kasthuri, W/o. Babu, D/o. Pinipe George, D.No. 3-143, S.C.Peta, Ambedkar Veedhi, Rajavaram, Atreyapuram Mandal, Dr. B.R.Ambedkar Konaseema Zilla. ...*Respondent*

పై నెంబరు పిటిషనరు దాఖలు చేసిన Divorce Petition నందు రెస్పాండెంటుకు శ్రీ కోర్టు వారి ద్వారా ఎన్నిసార్లు నోటీసులు పంపినను తీసుకొనకుండా త్రిప్పివేయుచున్నందున మీ హాజరు కొరకు శ్రీ కోర్టు వారు **దీ. 05-9-2024 వాయిదా వేసినారు. మీరు ఆరోజు ఉదయం 10.30 ని॥లకు** పై కోర్టు వారి ఎదుట స్వయంగా గాని, మీ వకీలు ద్వారా గాని హాజరై మీ ఆక్షేపణలు తెలియచేసుకొనవలెను. లేనియెడల మీ పరోక్షమున తీర్మానించబడునని తెలియజేయడమైనది.

Smt. PITHANI SRIDEVI
Advocate for Petitioner
Kakinada Kakinada
26-7-2024 Cell: 9000366667

In the Court of the IVth Additional District & Sessions Judge, Kakinada
Divorce O.P. No. 78/2024

Between:
Smt. Mahendrada Lakshmi Prasanna ...*Petitioner*
AND
Mahendrada Babji, S/o. Mahendrada Chakram, Working as Car Driver, Flat No. SF-3, Block No.103, Rajiv Gruhakalpa Apartments, Sanjay Nagar, Kakinada. ...*Respondent*

సదరు పై నెంబరు పిటిషను నందలి రెస్పాండెంటుకు శ్రీ కోర్టు వారు ఎన్నిమార్లు నోటీసులు జారీ చేసియున్నప్పటికిన్నీ మీరు ఉద్దేశ్య పూర్వకంగా తీసుకొనక కాలయాపన చేయుచున్నారు. కావున శ్రీ కోర్టు వారు మీ హాజరు నిమిత్తం **దీ. 02-8-2024వ తేదీన వాయిదా వేసినారు. ఆరోజు ఉదయం 10.30 ని॥లకు** శ్రీ కోర్టు వారు ఎదుట మీరు హాజరు కావలయును. లేని యెడల పరోక్షముగా తీర్మానించబడును.

Smt. PITHANI SRIDEVI
Advocate for Petitioner
Kakinada Kakinada
26-7-2024 Cell: 9000366667

మహారాజశ్రీ 5వ అడిషినల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టు, రాజమహేంద్రవరం
I.A.217/22 in O.S.711/2019
I.A.218/22 in O.S.711/2019
I.A.219/22 in O.S.711/2019
I.A.220/22 in O.S.711/2019

Between:
Kantipudi Srilakshmi ...*Petitioner/Plaintiff*
And
Pinjarla Bapiraju and Others ...*Respondents/Defendants*

R-8: Koyyalamudi Rajya lakshmi, D/o.Karuturi Satyanarayana Murthy, Hindu, Aged about 35 Yrs, R/o.D.No. 3-369/17, Savitri Nagar, Rajahmundry Rural, Hukumpeta, E.G.Dist.

R-9: Karuturi Ravi Kiran, S/o. Karuturi Satyanarayana Murthy, Hindu, Aged about 40 Yrs, R/o. D.No. 3-369/17, Savitri Nagar, Rajahmundry Rural, Hukumpeta, E.G.Dist. ...*8, 9 Respondents*

పై నంబరు పిటీషన్‌లలో 8, 9 రెస్పాండెంట్స్ అయిన మీకు కోర్టు ద్వారా ఎన్నిసార్లు సమన్లు /నోటీసులు పంపినా మీరు వాటిని తీసుకోకుండా ఉద్దేశ్యపూర్వకంగా త్రిప్పి వేయుచున్నారు. కావున **దీ.31-7-2024 సం॥రం తేదీ ఉదయం 10.30 ని॥లకు** మీరు స్వయంగా గాని లేదా ప్లీడరు ద్వారా గాని పై కోర్టు వారి ఎదుట హాజరు అయ్యి సదరు పై పిటీషన్‌లలో మీ ఆక్షేపణలను తెలుపుకొనవలెను. లేని యెడల సదరు పిటీషన్‌లను మీకు పరోక్షముగా శ్రీకోర్టు వారు తీర్మానించెదరు.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)
డి.అప్పారావు
అడ్వకేట్, రాజమండ్రి
రాజమండ్రి 25-7-2024 సెల్:9849713577